# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 28 అక్టోబర్ 2024

Digital Edition


## సదర్ అంటే యాదవుల ఖదర్...

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిదని, నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సదర్ సమ్మేళనం





రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని నేను ఆనాడే చెప్పా అని, ఇక నుంచి ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని.. ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా అన్నారు రేవంత్ రెడ్డి. సదర్ అంటే యాదవుల ఖదర్ అని, సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలన్నారు. యాదవులు రాకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభకు పంపించామని, రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారని, ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.అంతేకాకుండా..'మురికి కూపంగా మారిన మూసీకిపునరుజ్జీవం కల్పిద్దాం.. ఈ నగరం అభివృద్ధి చేయడానికియాదవ సోదరులు అండగా నిలబడండి.. ఏ శక్తులు అడొచ్చినానగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యతకాంగ్రెస్ ది. మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవనప్రమాణాలను మెరుగు పరచబోతున్నాం. యాదవ సోదరులుఅవాకాశాలను అందిపుచ్చుకోవాలి.. ఆనాడు ముషీరాబాద్ లోఅంజన్ అన్నను గెలిపించి ఉంటే.. మీవైపు నుంచి మంత్రిగానిలబడేవారు. అంజన్ అన్న ఓడినా యాదవ సోదరులకుప్రాధాన్యత ఉండాలని అనిల్ కు రాజ్యసభ ఇచ్చాం.. శ్రీకృష్ణుడుకూడా ధర్మం వైపు నిలబడ్డాడు.. అందుకే కురుక్షేత్రంలోఅధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది.. యాదవ సోదరులారాధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఒడిద్దాం..' అని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం:



ప్రజా గొంతుక డెస్క్ స్థిరాస్తి వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవుకాని, మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే డబ్బులు ఉన్నాయని చెప్పారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటున్నదని విమర్శించారు.స్థిరాస్తి వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవంచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవుకాని, మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే డబ్బులు ఉన్నాయని చెప్పారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటున్నదని విమర్శించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్కే వ్యతిరేకమని చెప్పారు. హైదరాబాద్ నాచారంలో ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని చెప్పారు. పదేండ్లపాటు ప్రణాళికబద్ధంగా ఒక్కో రంగాన్ని సరిదిద్దుకుంటూ వచ్చామన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చే తొలి రాష్ట్రంగా తెలంగాణను మార్చామని తెలిపారు.

## డిజిటల్ అరెస్ట్'లపై మోడీ ఆందోళన..



ప్రజా గొంతుక డెస్క్ పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' కేసులపై ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని నివారించడానికి.. ' ఆలోచించండి, చర్య తీసుకోండి' అనే మంత్రాన్ని దేశప్రజలతో పంచుకున్నారు. దీని గురించి గరిష్ట అవగాహన కల్పించాలని కోరారు. పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' కేసులపై ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని నివారించడానికి.. ' ఆలోచించండి, చర్య తీసుకోండి' అనే మంత్రాన్ని దేశప్రజలతో పంచుకున్నారు. దీని గురించి గరిష్ట అవగాహన కల్పించాలని కోరారు. ఆల్ ఇండియా రేడియో నెలవారీ రేడియో ప్రోగ్రాం 'మన్ కీ బాత్' 150వ ఎపిసోడ్లో.. 'డిజిటల్ అరెస్ట్'కి సంబంధించి ఓ మోసగాడు, బాధితుడి మధ్య జరిగిన సంభాషణ యొక్క వీడియోను కూడా ప్రధాని పంచుకున్నారు. ఏ ఏజెన్సీ బెదిరించదు లేదా వీడియో కాల్స్ చేయదు అని ప్రధాని తెలిపారు. ఆన్లైన్లో విచారించదు.. డబ్బు డిమాండ్ చేయదని స్పష్టం చేశారు.డిజిటల్ అరెస్టు' బాధితుల్లో అన్ని రంగాలు, వయసుల వ్యక్తులు ఉన్నారని ప్రధాని తెలిపారు. మోసగాళ్లు భయ పెట్టి తాము కష్టపడి సంపాదించిన లక్షల రూపాయలనుదోచుకుంటున్నారన్నారు. అలాంటి కాల్ వస్తే భయపడవద్ద తెలిపారు. ఫోన్ కాల్ లేదా వీడియో కాల్ ద్వారా ఏ దర్యాప్తు సంస్థ కూడా ఇలా ప్రశ్నించదని స్పష్టం చేశారు. ఈ మోసానికి బలి కాకుండా ఉండేందుకు "ఆపండి.. ఆలోచించండి.. చర్య తీసుకోండి" అనే మంత్రాన్ని ఉపయోగించాలని తెలిపారు.

## దమ్ముంటే మూసి ప్రక్షాళనపై చర్చకు రావాలి

ప్రజా గొంతుక డెస్క్ మురికి కూపం నుంచి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం చేస్తుంటే, ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నాయని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని కాంగ్రెస్ నేతలు తేల్చి చెప్పారు. దమ్ముంటే మూసి ప్రక్షాళనపై చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారని వారు హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ పునర్జీవనానికి మద్దతుగా అడ్డగూడూరు మండలం మానాయికుంట వద్ద కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రను నిర్వహించింది. ఈ యాత్రలో భువనగిరి పార్లమెంటుసభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం పాల్గొన్నారు. వేలాది మందితో కలిసి మానాయకుంట నుంచి మూసీ బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మూసీ ప్రక్షాలను కొనసాగించాలని ప్లకార్డులతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు.మూసీ నదిలో కలిసే వ్యర్థాలు, కలుషితాలతో పరివాహక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉండి బీఆర్ఎస్ మూసీ ప్రక్షాళన చేయలేదని.. ఇసుక ప్రక్షాళన మాత్రమే చేశారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఎవరు అడ్డుపడిన మూసీ ప్రక్షాళన మాత్రం ఆగదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. మూసీ పునర్జీవంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని పిలుపు ఇచ్చారు.



## తల్లిని కోర్టుకు ఈడ్చిన విషపు నాగు

### జగన్ కి అద్దంలో చంద్రబాబే కనబడుతున్నడా..



ప్రజా గొంతుక డెస్క్ వైఎస్ఆర్ మరణానంతరం చార్జిషీట్లో ఆయన పేరు చేర్పించింది మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కాదా? అని విజయసాయిరెడ్డిని నిలదీశారు. కేసుల నుంచి బయట పడటానికి పొన్నవోలుతో కలిసి ఈ కుట్ర చేయలేదా? అలా చేయకపోతే జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే, మొదటగా అడ్వకేట్ జనరల్ పదవి ఎందుకు ఇచ్చారన్నారు. ఇప్పుడు మళ్ళీ తన స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషపు నాగు జగన్ కాదా? అని ప్రశ్నించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్కి ఇంకా చంద్రబాబు పిచ్చి వీడినట్లు లేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. ఇప్పటికీ అద్దంలో చూసుకుంటే.. వైఎస్ జగన్కి చంద్రబాబే కనిపిస్తున్నట్లుగా ఉందన్నారు. చంద్రబాబు కళ్లల్లో ఆనందం చూడటానికో.. ఆయన బ్రాండింగ్ను ఫాలో అవ్వడానికో.. ఆయన్ని ఇంప్రెస్ చేయడానికో.. పని చేయాల్సిన అవసరం వైఎస్ఆర్ బిడ్డనైన తనకు లేదని. ఎన్నటికీ రాదని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.ఆస్తి వివాదం నేపథ్యంలో సోదరుడు వైఎస్ జగన్, వైఎస్ షర్మిల మధ్య లేఖాస్త్రాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. మధ్యలో స్పందించిన వైసీపీ సీనియర్ నేత, ఎంపీ విజయసాయి రెడ్డికి షర్మిల్ ఇవాళ (ఆదివారం) గట్టి కౌంటర్ ఇచ్చారు. "మీరు చదివింది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేయగలరా?" అంటూ విజయసాయిరెడ్డిని ఆమె ప్రశ్నించారు.ఇక వైఎస్ఆర్ మృతికి కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ కారణం కాదని షర్మిల అన్నారు. రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వైఎస్ఆర్ తీసుకొచ్చారని అన్నా అలాంటి బంగారు బాతును ఎవరు చంపుకోరన్నారు. సొంత కళ్లను ఎవరజ పొడుచుకోరని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. అయితే వైఎస్ఆర్ మరణానికి చంద్రబాబు కారణం అయితే %౹%. మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లు గాడిదలు కాశారా? అని ఆమె ప్రశ్నించారు.వైఎస్ఆర్ మరణం, చంద్రబాబు పాత్రపై ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ను నిలదీశారు. దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయట పెట్టలేదన్నారు. దోషులను ఎందుకు శిక్షించలేదని ప్రశ్నించారు. అనుమానం ఉండి.. ఈ ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వెయ్యలేదు? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా? అంటూ సోదరుడు వైఎస్ జగన్కు వైఎస్ షర్మిల ప్రశ్నలు సంధించారు.

## ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం..



ప్రజా గొంతుక డెస్క్ ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రెండో రోజు అమెరికా పర్యటన కొనసాగింది. ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రెండో రోజు అమెరికా పర్యటన కొనసాగుతోంది. శాన్ ఫ్రాన్సిస్కోలోని ప్రఖ్యాత డేటా సేవల సంస్థ ఈక్వెనెక్స్ డేటా సెంటర్ గ్లోబల్ ఎండీ కౌశిక్ జోషి, సీనియర్ స్ట్రాటజిక్ సేల్స్ ఇంజినీర్ రాబర్ట్ ఎలెన్లతో లోకేశ్ భేటీ అయ్యారు. తమ కంపెనీ అందిస్తున్న డేటా సేవలు, కార్యకలాపాలను సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 260కి పైగా ఇంటర్నేషనల్ బిజినెస్ ఎక్స్ఛేంజి డేటాసెంటర్ల నెట్ వర్క్ కలిగి ఉందని వివరించారు.ఆంధ్రప్రదేశ్లో డేటా సెంటర్ ఏర్పాటుకు గల అనుకూలతలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. ఏపీ ప్రభుత్వం ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ పాలసీలో పవర్ సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి రాయితీలతో పాటు మెరుగైన ప్రోత్సాహకాలను కూడా సీఎం చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. భారత్లో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఆంధ్రప్రదేశ్లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈక్వెనెక్స్ ముందుకు వస్తే తాము అన్నివిధాలా సహకారాలు అందిస్తామన్నారు.

## విజయ్ తొలి సభకు భారీ జన సందోహం

ప్రజా గొంతుక డెస్క్ కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్వెట్రి కళగం ద్రవిడ పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. ఓ వైపు చివరి సినిమాతో బిజీగా ఉన్న ఈ స్టార్ యాక్టర్ తొలి రాష్ట్ర సదస్సు నేడు విల్లుపురం జిల్లాలోని విక్రవాండిలో ఏర్పాటు చేశాడు. .సమావేశంలో పార్టీ గుర్తును సైతం ఆవిష్కరించనున్నారు విజయ్. ఈ సభా వేదిక పార్టీ కార్యాచరణ ప్రణాళిక వెల్లడించనున్నారు. తమిళగ వెట్రి కళగం ద్రవిడ భావజాలానికి కట్టుబడి విజయ్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పేర్కొన్నారు. పెరియార్, ఈవీఆర్ను అనుసరించకుండా తమిళనాడులో ఎవరూ రాజకీయాలు చేయలేరని వ్యాఖ్యానించారు.



# చింతల్-వివేకానంద్ నగర్ లో

## గార్వ్ ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ పరిధి వివేకానంద నగర్ లో ఉర్స్ - ఈ - షరీఫ్ సందర్భంగా నిర్వహించిన గార్వ్ షరీఫ్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేష్, అలీ, అసిఫ్, మహబూబ్, చాంద్ పాషా, బాదే మస్తాన్, ఖదీర్, విట్టల్, బిల్లా వెంకట్, మహమ్మద్ అలీ, షేక్ ముస్స, బ్రహ్మం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్2 నుంచి సాగర్-శ్రీశైలం మధ్య లాంచీ జర్నీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం అక్టోబర్:27

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నవంబర్2 నుంచి సాగర్-శ్రీశైలం మధ్య లాంచీ జర్నీపచ్చని కొండలు, కృష్ణమ్మ పరవళ్లు, నల్లమల అటవీప్రాంతం గుండా ఆహ్లాదకరంగా సాగే నాగార్జునసాగర్-శ్రీశైలం లాంచీ ప్రయాణం నవంబర్ 2 నుంచిపునః ప్రారంభం కానుంది. ఒకవైపు టికెట్ ధర పెద్దలకు2,000, పిల్లలకు 1,600గా నిర్ణయించారు.వెళ్లి రావడానికి పెద్దలకు 3,000, పిల్లలకు2,400 చెల్లించాల్సి ఉంటుంది. ఆసక్తి ఉన్నవారు 7997951023, 9848540371, 9848125720నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

# శ్రీరామ్ నగర్ బేక్రీ గడ్డ లో గ్యార్మి ఉత్సవాల్లో హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 125 డివిజన్ శ్రీరామ్ నగర్ బేక్రీ గడ్డలో గ్యార్మి ఉత్సవాలలో పాల్గొన కుత్బుల్లాపుర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్ , గఫ్ఫార్,అబ్దు బకర్,రెహమాన్ ఖాన్ ,ఖలీమ్ ,అజయ్ మహేష్ సయ్యద్ ఖాజా ,అహ్మద్ ,హౌస్ అన్వార్ ,అబ్దుల్ గఫ్ఫార్ ,రాబిన్,లతీఫ్ కుమార్ , ,సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్ షాప్ ను సందర్శించిన:

రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

ప్రజా గొంతుక పెబ్బేర్



పట్టణ కేంద్రంలో శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్ షాప్ ను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతపల్లి చంద్రశేఖర్ ప్రారంభించడం జరిగింది.వారి ఆహ్వానం మేరకు ఆదివారం షాప్ ను సందర్శించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ వారిని అభినందించడం జరిగింది, ప్రజాసేవ కోసం రాజకీయ రంగంలో ముందుకు నడుస్తూ ఆటోమొబైల్ షాపును విజయవంతంగా ముందుకు నడపాలని ఆకాంక్షించారు అభినందించారు,ఈ సందర్భంగా శాలువాతో వారికి ఘనంగా సన్మానించడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో ఆనంద్ సాగర్ సోషల్ మీడియా రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయండి

/గట్టు సుధాకర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో చౌటుప్పల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గారు రాష్ట్రవ్యాప్తంగా ప్రెస్ మీట్ లు పెట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం ఈ ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నాము. తెలంగాణాలో తొలిదశ, మలిదశ రాష్ట్ర సాధన పోరాటాలలో వందలాది మంది ఉద్యమకారుల బలిదానాలు చేసుకున్నారు. అమరులు నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా పోరాడుతూ తొలిదశలో పోలీసుల తూటాలకు బలి అయితే, మలిదశలో స్వీయ బలిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గాన్ని సుగమం చేసి, సాధించి అమరులైనారు.సకలజనుల సమ్మెలు, విద్యార్థి ,రైతు, మహిళల పోరాటాలు, అన్ని ప్రజా సంఘాల ఉద్యమం వెరసి తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు. రాష్ట్రాన్ని సాధించుకున్న సంబరాలు కొద్ది రోజులలోనే ఆవిరై, కలలు కల్లలుగా మిగిలాయి. గత ప్రభుత్వం కనీసం ఉద్యమకారుల జీవితాల గురించి ఆలోచన కూడా చేయకుండా, వందలాదిమంది అమరులను కూడా గుర్తించ నిరాకరించి అవమానించిన పరిస్థితిని మనం చూసాము.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి గోషిక జగదీష్ మాట్లాడుతూగత ఆరు సంవత్సరాలకు పైగా ఉద్యమకారుల హక్కులను సాధించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాడుతూనే ఉంది. గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించ నిరాకరించింది. అయినా పట్టుదలతో డాక్టర్ చీమ శ్రీనివాస్ చైర్మన్గా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎక్కడ తగ్గకుండా, తడబడకుండా, భయపడకుండా ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతూనే ఉంది.అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి శ్రీరాములు మాట్లాడుతూ పోరాటంలో ముందు నడిచిన పేదలు, పేద కళాకారుల డిమాండ్లను తెలంగాణ సమాజం ముందు సజీవంగా ఉంచింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమకారుల డిమాండ్లను ఆరు హామీలలో ఒక హామీనీ పెట్టే విధంగా ఉద్యమకారుల ఫోరం చేస్తున్న కృషితో సాధించుకున్నాము. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు మరికొన్ని డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం ముందు ఉంచుతున్నాము.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్లు:

1) తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటానికి వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

2) ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. 3) ఇందిరమ్మ ఇళ్లలో ఉద్యమకారులకి, ఉద్యమ కళాకారులకి 10% కేటాయించాలి.

4) సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. కళాకారులకి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

పై డిమాండ్లు ప్రభుత్వం ఆమోదించి అమలు చేయాలని, ఉద్యమ కాలంలో నష్టపోయిన ఉద్యమకారులను ఆదుకోవాలని, ప్రెస్ మీట్ ద్వారా ప్రభుత్వానికి, ప్రధానంగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ సందర్భంగా పాల్గొన్న ఉద్యమ నాయకులు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి ఎం డి ఖలీల్, ఉపాధ్యక్షులు భీమగోని మల్లేష్ కార్యదర్శి మల్లేబోయిన లక్ష్మయ్య అధికార ప్రతినిధి ఈపూరు శేఖర్ ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి చిలువేరు శ్రీశైలం సంస్కృతి కార్యదర్శి చిలువేరు కృష్ణ చౌటుప్పల్ మండల్ యువజన సంఘాల సమితి మాజీ అధ్యక్షులు చికూరి వెంకటేశం కొయిర బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉధృత పోరాటాలు

## పాలడుగు ప్రభావతి .. ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని, అందుకు సిపిఎం కార్యకర్తలు తమ చివరి శ్వాస వరకు దోపిడీ పీడన నుంచి పీడిత ప్రజలను విముక్తి చేసేంత వరకు పోరాడాలని సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి సిపిఎం కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో సిపిఎం మూడవ మహాసభలు ఘనంగా జరిగినవి. మహా సభల సందర్భంగా అమరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజా సమస్యల పరిష్కరించకుండా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని కులమత ప్రాంతాలతో సంబంధం లేకుండా అణగారిన వర్గాలను దోపిడీ పీడన నుంచి విముక్తి చేయడానికి ప్రతి సిపిఎం కార్యకర్త తన చివరి శ్వాస వరకు పోరాడాలని ఆమె అన్నారు. పాలకులు ఎవరు అధికారంలోకి వచ్చిన తమ పెట్టుబడి దారి పంథాను మార్చుకోరని, వ్యవస్థలో అసమానతలు ఉండాలని కోరుకోవడం పెట్టుబడిదారీ విధానం సహజ లక్షణం అని అన్నారు. సిపిఎం కార్యకర్తలు మతోన్మాదాన్ని ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా రెండింటిని మేళవించి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నిర్బంధాలు ఆటంకాలు ఎన్ని ఎదురైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త అకుంఠిత దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గత దశాబ్ద కాలంలో బిజెపి పాలనలో చట్టబద్ధ, రాజ్యాంగ బద్ధ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని అన్ని వ్యవస్థల్లోకి రాజకీయ జోక్యం పెరిగి విజ్ఞాన శాస్త్రం వెనకకు వెళుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి ఉత్పత్తిదారు ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని దిగుమతులపై ఆధారపడి వినియోగదారి ఆర్థిక వ్యవస్థగా మార్చారని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి సహ అనేక అంతర్జాతీయ సంస్థలు దేశ తిరోగమనాన్ని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్న బిజెపి పాలకులు నిరంకుశంతో ముందుకు వెళ్తున్నారని విమర్శించారు. దేశ సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తూ పాలన కేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తున్నారని విమర్శించారు. బిజెపి విధానాలపై ప్రాంతీయ పార్టీలు మేలుకొనకపోతే భవిష్యత్ పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. వర్తమాన ప్రపంచానికి కమ్యూనిస్టు పార్టీల అవసరం ఉందని అధికారంలో ఉన్న లేకున్నా పీడిత ప్రజల వైపు పోరాడేది ఎర్రజెండా లేనని అన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడటం అంటే పీడిత ప్రజల తమ ప్రశ్నించే హక్కును కోల్పోవడమేనని అంతరాల లేని సమాజం కోసం నిరంతరం పరితపిస్తున్న కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రజలు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో సిపిఎం మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్ బచ్చనబోయిన శివ, గుండెబోయిన మల్లయ్య, ముదుసు లాలయ్య, తగుల్లా ఈదయ్య, సర్వయ్య, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు

# బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

ముఖ్య అతిథి: పొనుగోటి అంజన్ రావు, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

రంగా రెడ్డి , అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):





ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్యవివాహాల రహిత భారత్ కార్యక్రమం కింద, నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీవోస్ భవన్‌లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో జిల్లాస్థాయి కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ సభ్యులు పొనుగోటి అంజన్ రావు పాల్గొన్నారు. అంజన్ రావు మాట్లాడుతూ, బాల్యవివాహాల నిరోధక చట్టం అమలులో ఉన్నప్పటికీ, ఈ వివాహాలు ఇప్పటికీ కొనసాగుతుండటం బాధాకరమని పేర్కొన్నారు. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడం చాలా అవసరమని, జిల్లా మొత్తాన్ని బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి కృషి చేయాలని సూచించారు.బాలల సంక్షేమ సమితి జిల్లా చైర్మన్ చింత కృష్ణ మాట్లాడుతూ, బాల్యవివాహాలు జరిగే ముందు ప్రజలు ముందుగా గుర్తించి సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ లైన్ సర్వీస్‌కు సమాచారం అందించాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ, బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలల లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలను ఎదుర్కొనడంలో ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం ప్రశంసనీయం అని, అన్ని స్వచ్ఛంద సంస్థలు మరియు అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు.సహాయ కార్మిక శాఖ అధికారి అరుణ మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు పిల్లలు పనిలో ఉన్నట్లయితే కార్మిక శాఖకు లేదా హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనులలో ఉన్నట్లయితే సమీప కార్మిక శాఖకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవిడ్ రాజ్ పాల్గొని, స్వచ్ఛంద ప్రతినిధులకు సుప్రీంకోర్టు తీర్పు గురించి అవగాహన కల్పించారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు కొండ వెంకన్న, ఈద భాస్కర్, ఎర్ర శివరాజ్, డిసిపిఓ గణేష్, మాధవి రెడ్డి, పర్వతాలు, శోభరాణి, ఏ ఎల్ ఓ రాజు, ఏ హెచ్ టి యు ప్రతినిధి యాదగిరి మరియు ఇతర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేద్దాం కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహాన్

ప్రజా గొంతుక /అక్టోబర్ 27 రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, అక్టోబర్ 28వ తేదీన పి ఎస్ ఆర్ ట్రస్ట్ మరియు భద్రాద్రి జిల్లా కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి మెన్స్, ఉమెన్స్ కబడ్డి పోటీలను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్నారు.ఈ పోటీల్లో 28, 29, 30 తేదీలలో సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు వీధి దీపాల మ్యాచులు జరగనున్నాయి.తెలంగాణలోని శీనన్న అభిమానులు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు అందరూ రాష్ట్ర నలుమూలల నుండి ఈ పోటీలలో పాల్గొనాలని మంగీలాల్ చౌహాన్ తెలిపారు. ఆయన శీనన్నకు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని మరియు తెలంగాణ రాష్ట్రంలో మరింత మంచి పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని ఆకాంక్షించారు.

# మాఫీ చేయలేదు..మోసం చేశారు.

ఆనంద్ బిఆర్ఎస్ పార్టీ పెబ్బేర్ ఏ ఊరికెళ్ళిన మాపి జరిగిన కొందరి రైతుల బాధ.. రేషన్ కార్డు లేకున్నా..రూ2 లక్షలకు మించిన వారికి మాపి కాలేదు నిబంధనల పేరిట మాపి పైసలు ఎగ్గొట్టిన సర్కారు పెబ్బేరు మండలంలో రుణమాఫీ కానీ రైతుల ఆవేదన

ప్రజా గొంతుక పెబ్బేరు



సర్కార్ మోసం చేసిందని పెబ్బేర్ మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామానికి చెందిన పారిజాతమ్మ, మోహన్ రెడ్డి,కర్రేన్న,రైతులు మండిపడుతున్నారు. ఎన్నికలకు ముందు అందరికీ రుణమాఫీ అని చెప్పి.. ఇప్పుడు కారణాలు చెప్తున్నారని రైతులు వాపోతున్నారు.బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోమాలపల్లి బోయ ఆనంద్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారురేషన్ కార్డు కచ్చితంగా ఉండాలి.రైతు కుటుంబ రుణం రూ2లక్షల లోపు ఉండాలి.అలా ఉన్నవారికి రుణమాఫీ అవుతుంది,కార్డు లేకున్నా.. లోన్ ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా రుణమాఫీ కావడం లేదు.అన్ని అర్హతలు ఉన్న తోమాలపల్లి గ్రామానికి చెందిన కొంత మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ కాలేదని మా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటివరకు వారికి రుణమాఫీ కాలేదు.దీంతో అన్నదాతలు అయోమయం పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోయ ఆనంద్ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# జర్నలిస్ట్ రాములు గౌడ్ కుటుంబానికి పరమార్శ

రంగారెడ్డి జిల్లా ప్రజా టైమ్స్ ప్రముఖ జర్నలిస్ట్ రాములు గౌడ్ దశ దినకర్మలు పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వనం నరసింహ



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామవాసి రంగారెడ్డి జిల్లా ప్రజా టైమ్స్ ప్రముఖ జర్నలిస్టు పోగుల రాములు గౌడ్ గత పది రోజుల క్రిందట హైదరాబాదు మహానగరంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఆదివారం తిరుమలాపూర్ గ్రామంలో దశ దినకర్మలో నిర్వహించారు.ఈ దశదినకర్మలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వనం నరసింహ,వారి బృందంతో కలిసి రాములు గౌడ్ దశ దినకర్మలో పాల్గొని వారికి ఘనంగా నివాళులు అర్పించారు.తర్వాత జర్నలిస్టు రాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బొమ్మిరెడ్డిపల్లి మొగులయ్య,దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల మండలం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నరసింహులు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెల్లాపూర్ మాజీ సర్పంచ్ చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలంటే గౌరవం లేదు:ఎమ్మెల్యే సునీత రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 27:



రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలంటే గౌరవం లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మీడియా ప్రకటన విడుదల చేశారు.మెదక్ జిల్లాలో మెడికల్ కళాశాలను ప్రారంభానికి ఏకైక మహిళ ఎమ్మెల్యే అయిన తనకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని ఆమె అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ 100 సీట్లతో మెడికల్ కాలేజీని మంజూరు చేస్తే దాన్ని 50 సీట్లకు కుదించారని ఆమె అన్నారు.

# ఉమెన్ లీడర్ షిప్ నేషనల్ అవార్డ్ అందుకున్న మద్దెల భవాని


ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా 27 అక్టోబర్,




నేషనల్ అవార్డు - 2024 సంవత్సరమునకు గాను ప్రగతిశీల మహిళ సంఘం నాయకురాలు మద్దెల భవానికి జాతీయ అవార్డు కమిటీవారు, ఆదివారం ఈ అవార్డుని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయములో అందజేశారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజెసిన్నట్లు తెలియజేశారు. మద్దెల భవాని పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనార్టీల పక్షాన నిలబడి పోరాటాలు చేసిందన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ 27వ ఆదివారం రోజున హైదరాబాద్ లో నిర్వహించిన బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగ నేషనల్ అవార్డును అందజేసినట్లు తెలిపారు. సౌత్ ఇండియాలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ మరియు పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరయ్యారు అని అన్నారు. ఈ అవార్డ్ అందజేసిన వారిలో బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు అవార్డు సెలక్షన్ కమిటి మెంబర్ బాదే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి

ప్రజా గొంతుక /జడ్చర్ల, అక్టోబర్ 27:



జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలనే కోరుతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సమావేశంలో, జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించి, బాలానగర్‌ను మున్సిపాలిటీగా మార్చాలనే ఆశయాన్ని వ్యక్తం చేశారు. ప్రధాన అభ్యర్థనలు: బాలానగర్ మున్సిపాలిటీ: జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్ మరియు చుట్టుపక్కల గ్రామాలు, నందారం, గుండేడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. మున్సిపాలిటీగా మారడం ద్వారా ఇక్కడ మౌలిక సదుపాయాలు పెరుగుతాయని అనిరుధ్ చెప్పారు.కొల్లూరు, జడ్చర్ల రూరల్ మండలాలు: నవాబ్ పేట్ మండలంలోని కొల్లూరు గ్రామాన్ని మరియు జడ్చర్ల మండలంలోని జడ్చర్ల రూరల్‌ను ప్రత్యేక మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరారు.రెవెన్యూ డివిజన్ అవసరం: జడ్చర్లకు రెవెన్యూ డివిజన్‌గా మార్చాలంటే అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల భూ సమస్యలు పరిష్కరించడంలో, ప్రభుత్వ భూములను కాపాడుకోవడంలో సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు.

సీఎం స్పందన: సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు మరియు మండలాలపై ఒక అధికారిక కమిటీని ఏర్పాటు చేస్తామని, ఆ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అనిరుధ్ రెడ్డి ప్రస్తావించిన సమస్యలు, అభ్యర్థనలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన అంశాలుగా మారవచ్చు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సింగిల్ విండో చైర్మన్ చిట్టేడి. వెంకట్ రామ్ రెడ్డి. వలిగొండ అక్టోబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి.



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం.ప్రారంభించిన సింగల్ విండో చైర్మన్ చిట్టే డి వెంకట్ రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్దన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి తుమ్మల శ్రీనివాస్ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ సర్పంచ్ జనకల దానయ్య అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ అరూరు డైరీ చైర్మన రెబ్బసు సత్యనారాయణమాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య మాజీ ఎంపీటీసీ బై కానీ ముత్యాలు కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్ ఆరూరు గ్రామ గౌడ సం ఘం అధ్యక్షుడు కల్లెం బాల శంకర్ ఆవుల బిక్షపతి పిట్టల సుధాకర్ ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య అరూరు గ్రామ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్ జిలకల స్వామి సింగన బోయిన కృష్ణ మరియు సీఈవో కృష్ణ ఎలిమినేటి వెంకటేశం అటెండర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన బొజ్జ సంధ్యా రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగవరం గ్రామంలో మహిళలకు మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలోని ముదిరాజ్ భవన్ లో ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని శనివారం రోజున ఫౌండర్ బోజ్జ సంధ్యారెడ్డి సందర్శించారు.ఆమెతో పాటు ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి పాల్గొన్నారు. ఫౌండేషన్ చైర్మన్ బొజ్జ సంధ్యారాణి . మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని సొంత పనుల ద్వారా ఇతరులకు మేలు చేయొచ్చని ఉచిత కుట్టు శిక్షణ ద్వారా మహిళలు నేర్చుకొని ఉచిత శిక్షణ పొందాలని అన్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎక్కడ కూడా భయపడకుండా మహిళలు ధైర్యంగా ముందడుగు వేసి ప్రతి రంగంలో రాణించాలని ప్రతి రంగంలో మంచి గుర్తింపు పొంది సమాజ సేవ చేయాలని ఆమె సూచించారు. మహిళలకు ఏ విషయంలోనైనా మీకు నేను తోడుగా ఉంటానని ఆమె ధైర్యం అదేవిధంగా ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వర్క్ అంత జంగారెడ్డి మాట్లాడుతూ మహిళలు అని రంగాల్లో ముందుండి స్వశక్తి ఎదగాలని ఆయన తెలిపారు ఉచిత కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ మీకు ఉంటుందని తెలిపారు. మహిళలకు మహిళలకు ఉచిత కుట్టుమిషన్ కాకుండా బ్యూటీషియన్ కంప్యూటర్ ఇతర రంగాలలో కూడా నైపుణ్యం ఇచ్చే విధంగా ముందు ముందు ఆలోచన చేస్తున్నామని ఆయన అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని మంచి టైలర్ గా గుర్తింపు పొందాలని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కన్వీనర్ గట్టు సుధాకర్ మాజీ వార్డ్ మెంబర్ రేవల్లి స్వప్న, పాక మహేశ్వరి,పాక శ్రావణి గట్టు అనురాధ,గట్టు అనూష గుడ్డేటి జయసుధ, ప్రవలిక, గుడ్డేటి లావణ్య రసాల నవ్య శ్రీ, ,పాటి సుమలత పెంబల్ల శివాని,నీరజ,షబానా,గట్టు.ఉమ,దీపిక, దేశట్ల జ్యోతి,నందిని, పనుమటి ఇంద్రమ్మ,కొండ మమత,వరకాల.

భవాని,జెనిగల మనీషా కొండ పరమేశ్వరి,అఖిల, సట్టగల భవాని తదితర మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు శాగ చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన ఆనగంటి శివాజీ వృత్తి రిత్య డ్రైవర్ తల్లి దండ్రులు రోజు వారి కూలి ఇంటికి పెద్ద కుమారుడు శివాజీ ఇంటి బరువు బాధ్యతలు తీయిసుకుని జీవనం సాగిస్తున్నాడు గత 40 రోజుల క్రితం విధులు ముగించుకుని ఇంటికి వస్తున్న తరుణం లో రోడ్డు ప్రమాధం లో తీవ్రం గా గాయపడి ఆర్ధిక ఇబ్బందులు ఎదురకొంటున్న విషయం తెలుసుకుని చలించిన బిజెపి నాయకులు శాగ చంద్ర శేఖర్ రెడ్డి తన వంతు తక్షిణ సహాయం గా రూ 10 వేలను అందజేశారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబం లో బాధ్యత కలిగిన వ్యక్తి అకస్మాత్తుగా మంచానా పడితే ఆ కుటుంబం మొత్తం రోడ్డు మీదా పడిపోతుందని వారి జీవన విధానం మారిపోతుందని అందుకే ఇలాంటివి పునరావృతం కాకుండా ఆ కుటుంబానికి అండగా నిలబడి తన వంతు సహాయ సహకారం అందిస్థానని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంతటి వేణు అన్నగంటి లింగస్వామి కడగంచి తిరుమలేష్ బాతరాజు వెంకటేష్ బండ శేఖర్ మునుకుంట్ల శివకృష్ణ కొత్త నవీన్ బొమ్మిని రాజు అనగంటి నరేష్ పల్లె వెంకటేష్ అంతటి నరేష్ బాతరాజు సాయి అనగంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక

మాడ్గుల మండలం జర్పుల తండా వాసి జర్పుల దుబ్లి గారు చనిపోవడం జరిగింది. వారి ఆత్మ కు శాంతి కలగాలని కోరుకుంటు వారి కుటుంబానికి తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గారు చనిపోయిన కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించి వారికి 3,000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది.మరియు మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్ కూడా 3,000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది..

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్నారు ఆదివారం గుర్రంపోడులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు ధాన్యానికి కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు

# అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడు బిల్లా శ్రీనివాస్ మృతి



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 27

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది కాంగ్రెస్ నాయకుడు బిల్ల శ్రీనివాస్ ఎంజీఎం హాస్పిటల్ లో అనారోగ్యంతో మృతి చెందారు. అతనికి ఇద్దరు కుమారులు వెంకటేష్, రాజెకుమార్,ఉన్నారు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీలో ఐదు సంవత్సరాలు బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గా పని చేశారు ఇటీవల మాజీ సర్పంచ్ రాజిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు శ్రీనివాస్ మృతికి మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి నివాళులర్పించారు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు యువకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో శోకసంద్రంతో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్నికలలో ఎస్ఎఫ్ఐ విజయభేరి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా: అక్టోబర్: 27

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్నికలలో ఎస్ఎఫ్ఐ ప్యానల్ గెలిచి ఎస్ఎఫ్ఐ అడ్డ అని మరోసారి నిరుపించిన విద్యార్థులకు నల్లగోండ జిల్లా కమిటీ పక్షాన విప్లవ జేజేలు తెలియజేస్తూ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు మంచి విజేత్సవాలు జరుపుకోవడం జరిగింది


# హలోమాలభలోనాగర్‌కర్నూల్



మాలల ఆత్మ గౌరవ సభకికు బయలు దేరిన చౌడాపూర్ మండల మాల సంఘం నాయకులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రం నుంచి నాగర్ కర్నూల్ లో జరగుతున్న మాలల ఆత్మ గౌరవ సభకు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య ఆధ్వర్యం లో చౌడాపూర్ మండల కేంద్రం నుంచి మాల నాయకులు పెద్ద ఎత్తున బయలు దేరారు. ఈ కార్యక్రమంలో శ్రీను,చేవ్వా యాదయ్య,పట్నం యాదయ్య, నర్సింలు,రాము,మండలంలోని వివిధ గ్రామాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి మాధురి డా.కోట రాంబాబు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్. ప్రతినిధి మంద అశోక్

మధిర లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న ఎర్రుపాలెం మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన ఐలూరి రవీంద్రరెడ్డి వెంకట్రావమ్మ దంపతుల కుమారుడు చంద్రమోహన్ రెడ్డి ఉమ ల వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శు భాకాంక్షలు తెలియజేశి నూతన వస్త్రాలను కానుకగా అందించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి మాజీ సర్పంచ్ మిగిలి అప్పారావు శీలం వెంకట్రామి రెడ్డి మాజీ ఎంపీటీసీ శీలం అక్కమ్మ వేమిరెడ్డి త్రివేణి ఉమా మహేశ్వరీ మాజీ ఉప సర్పంచ్ అయిలూరి నాగిరెడ్డి ముక్కర చిన్న లక్ష్మారెడ్డి మల్లెల లక్ష్మణ్ రావు తలపురెడ్డి జాన్ రెడ్డి దండెం సత్యనారాయణ రెడ్డి లక్కిరెడ్డి నర్సిరెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ మలల ఆత్మ గౌరవ సభకి కి బయలు దేరిన చౌడాపూర్ మండల మాల సంఘం నాయకులు



ప్రజాగొంతుక,చౌడాపూర్:

ఆదివారం రోజున నాగర్ కర్నూల్ లో నిర్వహించే మాలల ఆత్మ గౌరవ సభకు వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు వెంకటయ్య ఆధ్వర్యం లో చౌడాపూర్ మండల కేంద్రం నుంచి మాల నాయకులు పెద్ద ఎత్తున బయలు దేరారు.ఈ కార్యక్రమం లో శ్రీను,చేవ్వా యాదయ్య.ల్,పట్నం యాదయ్య,నర్సింలు,రాము మండలం లోని వివిధ గ్రామాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ మొదటి కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా :అక్టోబర్: 27

ధర్మ సమాజ్ పార్టీ అనుముల మండలంలో ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి)మొదటి కార్యకర్తల మహాసమ్మేళనం కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.(డి.ఎస్.పి) పార్టీ ఆవిర్భంచి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నందున, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉచిత విద్య, వైద్యం, ఉపాధి,ఎకరం భూమి, 4గదుల ఇల్లు ఈ 5 డిమాండ్ ల సాధనకై ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేస్తుందని ఈ సందర్బంగా నవంబర్ 3వ తేదీన మొదటి ఆవిర్భావ కార్యకర్తల మహా సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, కార్యకర్తలు, అభిమానులు బీసీ ,ఎస్సీ,ఎస్టీ,,డి.ఎఫ్.సి, రిలీజియన్ మైనారిటీ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తలారి రాంబాబు మహారాజ్,మండల కన్వీనర్ మామిడి రవి,గోవర్ధన్, వంశీ, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# చైర్మన్ ను కలిసిన వడ్డెర సంఘం నాయకులు



ప్రజా గొంతుక పెబ్బేర్

హైదరాబాద్ లోని ఎంబిసి చైర్మన్ వడ్డె జైపాల్ ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా వడ్డెర సంఘం నాయకులు కలిశారు. చైర్మన్ గారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో %మీాూ% సీట్లు పెరిగే అవకాశం ఉందని మీరు కూడా పార్టీలకు అతీతంగా ఒకే తాటిపైకి వచ్చి అందరు ఏకం ఐ కులానికి %మీాూ% సీట్లు సాదించుకోవాలని కోరారు.సంచార జాతులు కూడా ఎదగాలని వారు అన్నారు.సంచార జాతుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 400 కోట్లు విడుదల చేసింది అన్నారు. కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి వడ్డె ఈశ్వర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండల వెంకటస్వామి వనపర్తి జిల్లా అధ్యక్షులు భూమయ్య కార్యనిర్వాహక అధ్యక్షులు వడ్డె రమేష్ ప్రధాన కార్యదర్శి, కిష్టగిరి వెంకటయ్య, ముఖ్యనాయకులు శ్రీశైలం, బలరాం,రమణ,బీచుపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ సమీక్ష సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

మధిర అసెంబ్లీ సమీక్షా సమావేశం ఈ రోజు చింతకాని మండల కేంద్రం లో అసెంబ్లీ అధ్యక్షులు గంధం వంశీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో నియోజకవర్గం లోని అన్ని స్థాయిలలో పార్టీ నిర్మాణం, అలాగే డిసెంబర్ 6న జరిగే అంబేద్కర్ వర్ధంతి సభ గురించి భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేందర్ సాహూ,జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లెపొంగు విజయ్ కుమార్ మరియు జిల్లా కార్యదర్శి, మధిర అసెంబ్లీ ఇన్చార్జి దారేల్లి రమేష్ చింతకాని మండల అధ్యక్షులు ఉసికల నవీన్ బిఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు కమల్ రాజ్ విష్ణు సిద్దు ప్రవీణ్ ఆనంద్ గోవిందు,పవన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


# మాలల ఆత్మగౌరవ సభకు బయలు దేరిన జిల్లా నాయకులు



జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేష్

ప్రజాగొంతుక,: వికారాబాద్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నాగర్ కర్నూల్ లో జరిగే మాలల ఆత్మగౌరవ సభకు జిల్లా నలుమూలల నుంచి తాండూర్,పరిగి,కొడంగల్ వివిధ మండలాల నుంచి బయలు దేరిన నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్ . జిల్లా ఉపాధ్యక్షులు కదుమూరు రాజు,ఆర్ రాములు బి,రత్నం,ఎల్ శ్రీనివాస్,కే అనంత రాములు, వెంకటయ్య, వసంత కుమార్,శివశంకర్, రామకృష్ణ,ధరూర్ అంజయ్య,పురుషోత్తం తదితరులు తరలి వెళ్లడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 27:నల్గొండ

నల్లగొండ లోని ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కోనేటి అజిత కూతురు వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీమైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

# నేత్రదానం మహా గొప్ప దానం.!



నేత్రదానం చేయడానికి ముందుకు రావాలి...
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

అన్నిదానాలోకెళ్ల నేత్రదానం మహా గొప్ప దానమని ఆకుల మహేందర్ ఎక్స సర్పంచ్ వంగ రాజమల్లు, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మేర్గు.భీష్మాచారి, మండల కార్యదర్శి క్యాతం మల్లేశం అన్నారు. ఓదెల( గొల్లపల్లి)కి చెందిన మేకల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు భార్య నరసమ్మ. కొడుకు కోడలు బిక్షపతి వనజ కూతురు అల్లుడు రాజేశ్వరి గట్టయ్య మనమలు మనమరాలు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వంగ రాజమల్లు, ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ ను నిర్వహించారు. నేత్రదాత కు ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. నేత్ర, అవయవ, దేహదానంపై వారు అవగాహన కల్పించారు. అపోహాలు వీడి, నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ కార్యదర్శి లింగమూర్తి ప్రచార కార్యదర్శి కె ఎస్ వాసు సాన రామకృష్ణారెడ్డి నూక రమేష్. పృధ్విరాజ్ అభినందించారు.

# శాయంపేట మీదుగా వరంగల్ కు బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 27



హనుమకొండ జిల్లా శాయంపేట బస్టాండ్ సెంటర్ లో పరకాల డిపో మేనేజర్, స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పరకాల నుండి శాయంపేట మీదుగా వరంగల్ వెళ్లే బస్సును భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యనారాయణ రావు బస్సును ప్రారంభించారు అనంతరం బస్సులో కూర్చొని, టిక్కెట్టు కొనుగోలు చేసి కొద్దిదూరం ప్రయాణం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ఎనిమిదేళ్ళ క్రితం పరకాల నుండి శాయంపేట,ఆత్మకూరు, అక్కంపేట,పెద్దాపూర్ మొగిలిచర్ల,ఎనుమాముల మార్కెట్ మీదుగా వరంగల్ కు వెళ్ళే బస్సు రద్దు అయింది. దీంతో వివిధ పనుల నిమిత్తం శాయంపేట మండల ప్రజలు ఎనుమాముల మార్కెట్, వరంగల్ కు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం మండల ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఈరోజు ఆ బస్సును ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు పరకాల డిపో మేనేజర్ స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఏం సి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, సీనియర్ నాయకులు దుబాసి కృష్ణమూర్తి ,చిందం రవి, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీమేలుచేయండి.అందరిని ప్రేమించండి.







పాఠశాల కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లాఎర్రవల్లి మండలం ఎర్రవల్లి లోనిశ్రీసరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నందుపాఠశాలకరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డిఆధ్వర్యంలో,విద్యార్థులచేనిర్వహించిన (కమ్యూనిటీ హెల్పర్స్) సమాజానికిసేవకార్యక్రమాన్నిఘనంగానిర్వహించారు.ఈ,సందర్భంగాపాఠశాలకరస్పాండెంట్,మధులికగోవర్ధన్,రెడ్డిమాట్లాడుతూ, ఆకలి గొప్పదా ఆలోచన గొప్పదా అంటేఆకలిఅవసరాన్ని చూపిస్తుంది, ఆలోచన బ్రతకడం నేర్పిస్తుందనిగెలుపువెనకపరిగెత్తడం మాని ప్రయత్నం వెనక పరిగెత్తుఅప్పుడుగెలుపు నీ వెనకపరిగెడుతూ వస్తుందిఅంటూవిద్యార్థులకు వినసొంపైన మాటలు విద్యార్థులకు అర్థమయ్యేరీతిలోఉద్బోదించారు.చిన్నారులుచూడచక్కని డ్రస్సులతో డాక్టర్స్, లాయర్స్, పోలీస్, టీచర్స్,డ్రైవర్స్,మరియురైతులవేషధారణతోనిర్వహించేఈసమాజ సేవ చేసే అవకాశం కల్పించడంఇప్పటినుండేవిద్యార్థులకుగురువులుమరియుతల్లిదండ్రులు తెలియపరచాలని చిన్నప్పటినుండేజీవితంలోఎదిగేఅవకాశాన్నిసృష్టించుకోగలగాలనికరస్పాండెంట్,మధులికగోవర్ధన్,రెడ్డిఅన్నారుఇలాంటిదిఈనిజజీవితంలో ఉదయం వేకువ జామునుండిరాత్రిజాము వరకు మనం చేయబోయేపనులన్నింటిలోప్రతివ్యక్తిఅవసరమేనని, ప్రతి పనిముట్టు అవసరమేకాబట్టి,ఎవరికి ఇచ్చే గౌరవం వారికి ఇవ్వాలనితెలియపరచడమేఈప్రోగ్రాం(కార్యక్రమం) యొక్క ముఖ్య ఉద్దేశం అంటూ ఆమె తనప్రసంగాన్నిముగించారు.ఈ కార్యక్రమంలోపాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి మరియు అధ్యాపక బృందం, విద్యార్థులతల్లిదండ్రులుతదితరులుపాల్గొన్నారు.

# విజయ్ కుమార్ కుటుంబానికి అండగా నిలిచిన సహచర వాయిద్య కళాకారులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన ప్రముఖ తబలా వాయిద్య కళాకారుడు బుడ్డా విజయ్ కుమార్ గుండెపోటుతో మరణించగా సహచర వాయిద్య కళాకారులు కీబోర్డు ప్లేయర్ వేణు కీబోర్డు ప్లేయర్ ఓర్పుగిరి రిదం ప్యాడ్ ప్లేయర్ మాస్టర్ అహ్మద్ ,తోటి కళాకారుల వద్ద చందాలు రూపమున లక్ష రూపాయలు సేకరించి విజయ్ కుమార్ 9 ఏళ్ల కూతురు హరిత పేరు నా పోచంపల్లి బ్యాంకు నందు పది సంవత్సరాల ఫిక్స్డ్ డిపాజిట్ చేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు

# రాళ్ల వాగు కరాకట్టకి 255 కోట్లు మంజూరు చేసిన రాష్ట ప్రభుత్వం

సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం కి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల ఆదివారం రాళ్ళవాగుకు రూ.255 కోట్లతో ఇరువైపులా కరకట్టలు నిర్మించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినందుకు ప్రతిపాదనకు అహర్నిశలు కృషిచేసిన మంచిర్యాల శాసనసభ్యుల కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కృతజ్ఞతలు తెలుపుతూ. మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



బోనకల్లు మండలం తూటి కుంట్ల గ్రామం నుండి గోవిందపురం( ఎల్ ) గ్రామం వరకు 3 కోట్ల 95లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తరువాత కలకోట గ్రామానికి చేరుకున్న గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలకోట గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం పలికిన కల్లుగీత కార్మికులు, మత్స్య కార్మికులు, గ్రామ ప్రజలు, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులుకలకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీసీ సంక్షేమ శాఖ-ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుంది. కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నాంభవిష్యత్తులో కల్లుగీత కార్మికుల భద్రత కోసం మెరుగైన రక్షణ కవచం కిట్లు వస్తే వాటిని కూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కలకోట పెద్ద చెరువులో చేపల పెంపకం కోసం ప్రభుత్వం 100% రాయితీపై ఇచ్చిన చేప పిల్లలను మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యులకు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేప పిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదని హెచ్చరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మత్స్య సహకార సంఘాలకు నాణ్యత కలిగిన చేప పిల్లలు పంపిన అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గత ప్రభుత్వంలో మాదిరిగా చేప పిల్లల పంపిణి, చేపల పెంపకంపై అవినీతి ఆరోపణలు వస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క1.50 కోట్ల రూపాయలతో కలకోట నుంచి నారాయణపురం, అల్లపాడు నుంచి నారాయణపురం గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కలకోట గ్రామంలో శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

# కొట్టుకుపోయిన కాల్వర్టు కు మరమ్మత్తులు చేయించిన బట్టి విక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మధిర మండలం తొండల గోపవరం తోర్లపాడు మధ్య గల రహదారి కల్వర్టు వరదకు కొట్టుకుపోగా అట్టి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క స్వయంగా వచ్చి పరిశీలించి అధికారులను వెంటనే ఈ పనులను చేపట్టాలని ఆదేశించగా కొట్టుకుపోయినటువంటి కల్వర్టుకు రిపేరు పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. అట్టి పనుల కార్యక్రమాలను పరిశీలించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు నిడమానూరు వంశీకృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి కోట డేవిడ్ షేక్ కన్నం సాహెబ్ బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య కాశీ బోయిన లక్ష్మణరాజు కాశి బొ యిన శ్రీనివాసరావు సుంకర రామారావు తదితరులు.

## బ్రహ్మకుమారి సెంటర్లో దీపావళి ఉత్సవాలు
# జెండా ఆవిష్కరణ

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో 10వ వార్డులో చౌటుప్పల బ్రహ్మకుమారి సెంటర్లో దీపావళి ఉత్సవాలు జండా ఆవిష్కరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చౌటుప్పల్ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని ఈ ప్రాంతంలో బ్రహ్మకుమారి స్వర్ణలత చేస్తున్న సేవలను కొనియాడారు .ఉత్సవాలకు బ్రహ్మకుమారి హైదరాబాదు నుండి రాజు దీది సునీత దీదీ విచ్చేసి దీపావళి ఉత్సవాలు ప్రారంభించి బ్రహ్మకుమారి సంస్థ దేశంలో మొట్టమొదటిసారిగా 1936 సం,, దీపావళి పండగ ప్రారంభించడం జరిగింది. అందువలన దీపావళి ఉత్సవాలు దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి సెంటర్లలో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తూ న్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా సునీత దీదీ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరి ఆత్మ జ్యోతి వెలిగించడానికి ఒక కొత్త బ్రహ్మకుమారి సెంటర్ సొంత భవనం నిర్మాణం చేయుటకు ప్రేరణ కలిగించినందుకు సమావేశమునకు విచ్చేసి బ్రహ్మకుమారి అక్కయ్యలకు అన్నయ్యలకు ప్రేరణ కలిగించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళ మురళి సూరపల్లి రఘుపతి లక్ష్మీపతి సత్యనారాయణ సూర్యనారాయణ కనకారావు ముత్యాలు వరలక్ష్మి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## గండూరి యువసేన నిర్వహించిన బంపర్ డ్రాలో యమహా 125 సిసి బైక్ గెలుచుకున్న వెంపటి నాగరాజు




విజేతకు బైక్ ను అందజేసిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతులు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

గండూరి యువసేన ఆధ్వర్యంలో యమహా సిగ్నస్ జెడ్ ఆర్ రే 125%ఎఎ% బైక్ ను లక్కీ డ్రాలో విద్యానగర్ కు చెందిన వెంపటి నాగరాజు గెలుపొందారు. ఆదివారం నాడు సాయంత్రం 6 గంటలకు గండూరి జానకమ్మ రామస్వామి ఫ్రీ ప్యూరీ ఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ లో నిర్వహించిన బంపర్ డ్రా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 20 కన్సోలేషన్ బహుమతులకు డ్రాను అక్కడకు విచ్చేసిన విద్యార్థులతో నిర్వహించి , 20 మందిని ఎంపిక చేశారు. అనంతరం యమహా 125 సిసి బైక్ డ్రాను వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ చేతుల మీదుగా నిర్వహించారు. కూపన్ నంబర్ 880 స్థానిక వ్యాపారి వెంపటి నాగరాజు యమహా 125 సిసి ని గెలుచుకున్నారు. యమహా బైక్ గెలుచుకున్న వెంపటి నాగరాజు కు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు అభినందనలు తెలిపారు. బైక్ ను వెంపటి నాగరాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మీలా వంశి, బెజగం ఫణి, మంచాల శ్రీనివాస్, గండూరి యువసేన సభ్యులు సందీప్, భిక్షం, కళ్యాణ్, అనిల్, మహేష్, ఇస్మాయిల్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మృతురాలి అంత్యక్రియలకు 20వేల ఆర్థిక సాయం



ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి / తుర్కపల్లి

మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన మేకల కొమరమ్మ (90) ఇటీవల అనారోగ్యంతో మరణించారు మృతురాలి అంత్యక్రియల నిమిత్తం అదే గ్రామానికి చెందిన కొడారి లతా, మల్లేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుతూ మృతురాలి అంతక్రియల కోసం వారి కుటుంభ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామస్తుల సమక్షంలో అందించారు.ఈ కార్యక్రమంలో తోడేటి వెంకటేష్,ఎస్ శంకరయ్య, ఎస్ రఘు, గుంటి మల్లయ్య, చంద్రకాంత్ రావు, గుంటి మహేష్, పిడిగు జంగయ్య, ఆనంద్ చారి,పిడిగు భాను, శ్రీను బండారి మహేష్, పోషమ్మ,భారతమ్మ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర పరిశ్రమ శాఖ సంప్రదించ కమిటీలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు చోటు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సంప్రదింపుల కమిటీలో పెద్దపల్లి ఎంపీ కేంద్ర ప్రభుత్వం గడ్డం వంశీకృష్ణకు అవకాశం కల్పించింది ఏ మేరకు పార్లమెంటు వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది ఈ సంప్రదింపుల కమిటీ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి చైర్మన్గా వ్యవహరించనున్నారు సహాయ మంత్రి భూపతి రాజ శ్రీనివాస వర్మ సహాయాలుగా ఉన్నారు ఈ కమిటీలో 15 మంది సభ్యులుగా నియమించారు

# ఎం.జె.పి.టీ చుంచుపల్లి,
## విద్యార్థి జిల్లాస్థాయి లో ప్రభంజనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి ఎం. జె. పి. టీ బాయ్స్ 'చుంచుపల్లి కొత్తగూడెం విద్యార్థులు ప్రభంజనం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎం. జె. పి. టీ చుంచుపల్లి, విద్యార్థి జిల్లాస్థాయి క్రీడలు మదిర లో అండర్ 17 రెండవ స్థానం మరియు 02 2. రన్నింగ్ 4%ౠ%4 400 మీటర్లు పరుగు పందెంలో మూడవస్నానం సాదించారు. అండర్ 17 " టి" రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది విరిని ఎం.జె. పీ.టి (ఆర్.సి.డి) మరియు ఏ.టి. పి.సరిత.వివిధ క్రీడల్లో 6 పథకాలు సాదించడం విద్యార్థులు రాష్ట్ర స్థాయి పథకాలు సాధించాలని బ్యూలారాణి.బి.డబ్ల్యు.శివ పిల్లలను అభినందించడం జరిగింది. అతి తక్కువ సమయంలో మంచి కోచింగ్ ఇచ్చి విజయనికి కారణం అయిన కోచ్. పి.ఈ.టి.బి.సూరేష్ ని అభినందించారు.

## తెలంగాణ సమాజం సిగ్గు పడుతోంది.. రాంప్రసాద్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



జన్వాడలోని కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఈ విషయంపై ఇప్పటికే పలు పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో స్పందించారు. తాజాగా, రేవ్ పార్టీ అంశంపై కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఘాటుగా స్పందించారు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో అసాంఘీక కార్యక్రమాలు చూస్తే.. మొత్తం తెలంగాణ సమాజం సిగ్గు పడుతోందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని డగ్స్ ఫ్రీ స్టేట్‌గా చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ఓ మాజీ మంత్రిగా ఉన్న సొంత బావమరిది ఫామ్ హౌస్‌లోనే రేవ్ పార్టీలు జరగడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. అయితే, పోలీసుల రైడ్ జరిగే కంటే ముందే రేవ్ పార్టీ నుంచి మరో 20 మంది వరకు వెళ్లిపోయారనే సమాచారం ఉందని ఆయన అన్నారు.

# అధికారికంగా సదర్ సమ్మేళనం జరపడంసంతోషం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు యాదవుల అభివృద్ధికి సర్కారు కట్టుబడి ఉంది టీ.పీసీసీ నాయకులు మునుగోడు నియోజకవర్గ యాదవ్ సంఘం అధ్యక్షుడు బట్టు జగన్ యాదవ్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- యాదవ సోదరులు దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాలను ఈ ఏడాది నుండి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతామని ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని టీ.పీసీసీ నాయకులు,మునుగోడు నియోజకవర్గ యాదవ్ సంఘం అధ్యక్షుడు బట్టు జగన్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సబ్యులు అనిల్ కుమార్ యాదవ్ లతో పాటు పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 శాతం జనాభా యాదవ్ లు ఉన్నారని నేడు హైదరాబాదు, శివారు ప్రాంతంలో తెలంగాణ జిల్లాల అభివృద్ధిలో యాదవుల పాత్ర చాలా వరకు ఉందని అయన అన్నారు. సదర్ అనేది యాదవుల ఖదార్ అని అందుకే ప్రతి దీపావళి పండుగ సందర్భంగా సదర్ ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుందని అయన గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా యాదవులకు కాంగ్రెస్ పార్టీ సర్కారు సముచిత స్థానం ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# చందుపట్ల సత్యపాల్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 27

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం వాస్తవ్యులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గంగుల సుమతీ రమణారెడ్డి కూతురు అక్షిత వెడ్స్ అరుణ్ కుమార్ వివాహ రిసెప్షన్ ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో దామెరలో జరగగా ఆ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి, మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి వారి వెంట రాయరాకుల మొగిలి నరహరిశెట్టి రామకృష్ణ కోమటి రాజశేఖర్ మేకల సుమన్ తదితరులు ఉన్నారు.

# కీడు వచ్చిందని వార్డు నే ఖాళీ చేసిన ప్రజలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

కీడు వచ్చిందని 20వ వార్డు ప్రజలు వార్డును మొత్తం ఖాళీ చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే సూర్యాపేట జిల్లా కేంద్రంలో 20వ వార్డులో గత నెల రోజుల వ్యవధిలోనే ఆరుగురు మరణించడం మరణించిన వారు ప్రతి మంగళవారం మరణించడంతో 20వ వార్డు కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్ ప్రతి మంగళవారం చనిపోవడం ఎందువలన అని పండితులను కలవడం జరిగింది.వారు ప్రతి మంగళవారం మరణించడం వలన మీ వార్డుకు కీడు వచ్చిందని చెప్పడంతో వెంటనే వార్డులో పెద్దలు అందరితో మాట్లాడి వారికి పూర్తి వివరాలు తెలియజేసి వెంటనే కౌన్సిలర్ ప్రతి గల్లీ తిరుగుతూ మన వార్డుకు కీడు వచ్చిందని ఒక రోజు వార్డు మొత్తాన్ని ఖాళీ చేసి వెళ్లాలని దానివలన మన వార్డుకు పట్టిన కీడు పోతుంది అని చెప్పడంతో ఆదివారం ఉదయం 6 గంటలకు పిల్లది మేకలతో ఇంటిముందు కల్లాపి చల్లకుండా ప్రతి ఒక్కరు వార్డును ఖాళీ చేసి వెళ్లారు. గతంలో 2015 లో ఇలాగే జరిగితే కుంభం రజిత నాగరాజు ఆధ్వర్యంలో కూడా వార్డు ప్రజలు ఖాళీ చేయడం జరిగిందని మరల ఈ విధంగా జరగడంతో వార్డు సీనియర్ నాయకులు తీర్మానం మేరకు వార్డు ను ఖాళీ చేసినట్టు తెలిపారు. వార్డు ప్రజలు వార్డు ను ఖాళీ చేసి సాయంత్రం తిరిగి ఇండ్లకు చేరుకున్నట్లుగా తెలిపారు.



# ఉదన్ రావు పల్లి గ్రామానికి మట్టి రోడ్డు పూర్తి ..

మాలీష్ శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్





దోమ అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లి గ్రామానికి గ్రామ పెద్దల సమక్షంలో మాలీష్ శివ కుమార్ రెడ్డి. గ్రామానికి రాకపోకలు ఇబ్బంది ఉన్నందువలన గ్రామస్తులు పది సంవత్సరాల నుండి గుంతల మయంగా మారి రాకపోకలు గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండేవారు. పది సంవత్సరాల నుండి ఏ రాజకీయ నాయకులు ఉన్నతాధికారులు పట్టించుకోలేదు ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు కోరిన మట్టి రోడ్డును ఖర్చును భరిస్తానని గ్రామానికి అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డుకు మట్టి పొయడం జరిగింది. గ్రామస్తులు మాలిష్ శివ కుమార్ రెడ్డికి ధన్యవాదములు తెలిపి. గ్రామస్తులు అండగా ఉంటామని మాట ఇవ్వడం జరిగింది. రోడ్డు కార్యక్రమంలో గొల్ల రమేష్, పుట్టి అంజిలయ్య, గొల్ల గోపాల్, పిచ్చకుంట్ల రమేష్, శ్రీ జంగం గోపాల్, శ్రీనివాస్, గుడిసె ఆంజనేయులు, సయ్యద్ బురాన్,కోస్గి వెంకటయ్య ఎన్ నర్సింలు,రామయ్య గొల్ల శ్రీనివాస్ గ్రామ పెద్దల సమక్షంలో రోడ్డు వేయడం జరిగింది...

# అవినీతి ఆరోపణలు చేస్తున్న బుకీపర్ తొలగింపు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 28:-





చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి గ్రామంలో శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులు సంఘం గత 20 సంవత్సరాలుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు వీపనగండ్ల లలో 20 సంవత్సరాల నుంచి లోన్లు తీసుకోవడం కట్టుకోవడం జరుగుతుంది. శ్రమలక్ష్మీ సంఘం పేరు చెప్పి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జటప్రోలు బ్రాంచ్ లో పాత శ్రమలక్ష్మి సంగం పేరు చెప్పి కొత్త సభ్యులకు 10 లక్షల రూపాయల బ్యాంకు లోను బుక్కీపర్ ఇప్పించడం జరిగింది. సంఘం పేరు మీద తీర్మానం లేకుండా సభ్యుల సంతకాలు లేకుండా ఎలా లోను ఎత్తిస్తారు అని అధికారులను నిలదీయడం జరిగింది.సంఘానికి అన్యాయం జరిగిందని 25- 7 -2024 తేదీ రోజున ఏపిఎం, సీసీ కి కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ కంప్లైంటుకు స్పందించిన ఏపీఎం, డిపిఎం,14 -8 -2024 రోజున అమ్మాయి పల్లి గ్రామానికి వచ్చి సంఘం సభ్యులు ఇచ్చిన కంప్లైంట్ పై విచారణ చేయడం జరిగింది. అనంతరం గ్రామంలోని శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులు చేసిన ఆరోపణలను, గ్రామంలోన ప్రజాల వివరాలను సేకరణ చేసిన తర్వాత జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి గ్రామంలో జరిగిన మహిళా సంఘాలలో జరిగిన అవకతోవకలపై విచారణ చేయాలని అధికారులతో కూడిన ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలోని అధికారులు గ్రామానికి వచ్చేముందు గ్రామ బుక్కీపర్ కు సమాచారం ఇస్తూ పూర్తి ఆధారాలతో, రికార్డులను తీసుకొని రచ్చకట్ట దగ్గరికి రావాలని సమాచారం ఇవ్వడం జరిగింది. బుక్ కీపర్ అధికారులు సమాచారం ఇచ్చిన స్పందించకపోవడం విచారణకు రాకపోవడంతో అధికారులు గ్రామంలోని శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులను మరియు ఇతర సంఘ సభ్యులను కలిసి పూర్తి విచారణ చేసి, ఆధారాలు సేకరించి సమగ్ర విచారణ చేసి గ్రామంలో జరిగిన మహిళా సంఘాల్లోని అవినీతి అక్రమాలను ప్రజల ద్వారా వివరణ తెలుసుకొని సమగ్ర విచారణ రిపోర్టు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి గారికి విచారణ రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విచారణ కమిటీ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా గ్రామంలోన అవినీతి అక్రమాలపై ఆరా తీసి పూర్తి సమగ్ర విచారణ చేసిన తర్వాత అమ్మాయి పల్లి బుక్కిపర్ ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేశారని గుర్తించి బుక్కిపర్ 23 -10 -2024 రోజున విధులనుంచి తొలగించడం జరిగిందనీ డిపిఎం భాషనాయక్, ఏపిఎం మద్దిలేటి వివరణ ఇచ్చారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 27



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 47 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ 47,05,452/- విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి పథకం నిలుస్తుందని తెలిపారు ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు మరియు వివిధ గ్రామాలలోని 27 మందికి సీఎం రిలీఫ్ చెక్కులను లబ్దిదారుల లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అందజేశారు ఆ చెక్కుల మొత్తం విలువ రూ.7.54 లక్షలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల కుటుంబాలకు ఎంతో ఆసరా గా నిలుస్తుందని, అవసరమైన బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, మండల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చలో నాగర్ కర్నూల్ మాలల ఆత్మగౌరవ సభకు

## బయలుదేరిన మాల మహానాడు నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :



నాగర్ కర్నూల్ లో జరిగే మాలల ఆత్మగౌరవ సభకు దేవరకొండ నియోజకవర్గం నుండి మాల మహానాడు నాయకులు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా మాలలు కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బోయినీ చంద్రమౌళి అన్నారు. ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకోవడానికి రాష్ట్రాలకు హక్కులు కల్పించడానికి నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాల సంఘాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి మాల సంఘాల జేఏసీగా ఏర్పాటు చేసుకుని ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టి మాలలను చైతన్యవంతం చేయాలని అన్నారు. జిల్లాల వారీగా సభలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా నాగర్కర్నూల్ జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభకు దేవరకొండ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బయలుదేరామని అన్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ సి వర్గీకరణ అమలు చేస్తున్న ఆ ప్రభుత్వాలను నిరసిస్తూ పివి రావు ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసి మాల మహానాడు ఆవిర్భవించాడు ఆనాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టి వేసే దాకా పోరాటం చేశాడని గుర్తు చేశారు ఈనాటి ప్రభుత్వాలు విభజించి పాలించాలని చేస్తూ మాల, మాదిగల మధ్య విభేదాలను సృష్టించి అధికారంలోకి మళ్లీ రావాలని అగ్రవర్ణ పార్టీల నాయకులు చేస్తున్న మోసాలను ఎండగడుతూ మాలలను చైతన్యం చేసి అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు బహుజన రాజ్యాధికారం కోసం అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు ఇప్పుడున్న జనాభా తమాషా ప్రకారం ఎస్సీలకు 15% రిజర్వేషన్ నుంచి 30 శాతానికి పెంచాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ తాళ్లపల్లి రవి, రాజారావు, మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు ఏకుల సురేష్, ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, చేపూరి చెన్నయ్య, వెంకటయ్య, పర్వతాలు, సురేష్, అవుట మల్లేష్,పెరుమాళ్ళ అనిల్ కుమార్,మురళీ, మారయ్య,అవుట చెన్నయ్య,అవుట పరమేష్, అంజి,అవుట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అధైర్యం వద్దు

## నెల రోజుల్లో అందరికీ రుణమాఫీ........




## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పదేళ్ల కాలంలో లక్ష రుణమాఫీ చేయని బి ఆర్ ఎస్ రుణమాఫీ పై ముసలి కన్నీరు మాటలు నమ్మే పరిస్థితిలో రైతులు లేరు చేయని రుణమాఫీపై నిరసన చేయడం సిగ్గుచేటు..... వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక

పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేని బి ఆర్ ఎస్ నాయకులు కొందరు నేడు రైతుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు చేపట్టడం ఆస్యాస్పదమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యాఖ్యానించారు ఆదివారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు అభివృద్ధి అంటూ 7 లక్షల 12 వేల కోట్ల అప్పు చేసి జేబులు నింపుకున్నారని... బి ఆర్ ఎస్ పార్టీ చేసిన అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 5600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు జిల్లాల అభివృద్ధి ప్రాతిపతగిన అన్ని జిల్లాలలోనూ అభివృద్ధి జరిగిందని అదేవిధంగా వనపర్తి జిల్లాలోనూ ప్రభుత్వ కార్యాలయాలు కళాశాలలో నెలకొల్పబడ్డాయని అంతమాత్రాన అభివృద్ధి మేమే చేశాం అనడం నిద్దురమని ఎమ్మెల్యే విమర్శించారు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మింపబడిన రిజర్వాయర్లు ప్రధాన కాలువలకు చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే అభివృద్ధి చేశామనడం గమనార్హం అన్నారు పాలమూరు ఎత్తిపోతల నుంచి వనపర్తి నియోజకవర్గానికి ఒక్క ఎకరానికైనా నీరు అందుతుందా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు పెబ్బేరు సంతస్థలంలో మీరు అవకాతవకలు చేయకుంటే అదే వేణుగోపాల స్వామి ఆలయంలోకి తడిబట్టలతో రావాలని అందుకు నేను సిద్ధమని ఎమ్మెల్యే సవాలు విసిరారు అదేవిధంగా వనపర్తి బస్టాండ్ సమీపంలోని రాజా గారి స్థలంలోనూ కూడా ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గరికి రావాలని ఆయన మరో మారు సవాల్ చేశారు మీరు చేసిన అభివృద్ధి మాటున అవినీతిపై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని ఆయన సూటిగా విసిరారు కృష్ణానది కబ్జాపై జోగులాంబ ఆలయానికి వస్తానని ధైర్యముంటే అమ్మవారి ఆలయంలో చర్చకు రావాలన్నారు వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో వనపర్తికి నియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధి కోసం మీరు ఒరగబెట్టింది ఏంటో చెప్పాలి అన్నారు ప్రభుత్వ రాయితీలు పొందేందుకు పనివాళ్లను కూడా వదిలిపెట్టని నైజం మీదనిఘాటుగావిమర్శించారు భూ కబ్జాదారుడికి రుణమాఫీ బి ఆర్ ఎస్ నాయకులకి రైతు శ్రేయస్సు గురించి మాట్లాడి నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే విమర్శించారు పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని ప్రభుత్వం బి ఆర్ ఎస్ అని ఆయన అన్నారు జర్నలిస్టుల ఇండ్ల పట్టాల విషయంలో పూర్తిస్థాయిలో జర్నలిస్టులను మోసం చేసిన పచ్చి మోకారి నీవు అని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు జర్నలిస్టు మిత్రులు ఎవరు అధైర్యపడ్డ వద్దని అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పత్రిక నగర్ పేరా ప్రతి ఒక్క జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మించే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇదే తరహాలో కుల సంఘాలకు సైతం భవన నిర్మాణాలు చేపడతామంటూ ప్రగల్ బాలు పలికారి తప్ప పైసా నిధులు కూడా ఇవ్వలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు అన్ని మార్కెట్ యార్డులపై అప్పులు తీసుకువచ్చి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేశారని చెప్పడం సిగ్గుచేటని ఎమ్మెల్యే విమర్శించారు రోడ్ల విస్తరణలో ఇష్టానుసారంగా వ్యవహరించి నిధులు లేకుండానే నిర్మాణాలు చేపట్టామని నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 18 వేల ఒక వంద మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు త్వరలోనే రైతు భరోసా సైతం రైతుల అకౌంట్లో జమవుతుందని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదని ఎమ్మెల్యే అన్నదాతలకు భరోసా కల్పించారు ఈ పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ద్యారపోగు వెంకటేష్ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

# భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

చదువుల్లో రాణిస్తున్న విద్యార్థినికి రూ. 10 వేల ప్రోత్సాహకం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



చదువులలో చురుకుగా రాణిస్తూ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులకు. భాగం సేవా ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ స్థాపకులు ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ నగదు ప్రోత్సాహకాలను అందజేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కాకరవాయి గ్రామానికి చెందిన లంక జ్యోతి ఇంటర్ విద్యనభ్యసిస్తూ, చదువులలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ, ఒకవైపు ఇంటి పనుల్లో కుటుంబ సభ్యులకు సహకరిస్తూనే ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాలలో 463/470 మార్కులు సాధించింది. తన మిత్రుల ద్వారా విద్యార్థిని ప్రతిభాపాటవాలను తెలుసుకున్న భాగం రాకేష్ విద్యార్థినిని అభినందిస్తూ ప్రోత్సహకంగా 10 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆశయాలకు అనుగుణంగా దృఢ సంకల్పంతో చదువుతూ లక్ష్యసాధనవైపు అడుగులు వేయాలన్నారు. చదువులలో రాణించే పేద విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. నగదు ప్రోత్సాహకాన్ని అంద జేసిన సేవా ఫౌండేషన్ సభ్యులకు విద్యార్థిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్


ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు అక్టోబర్ 27: ములుగు జిల్లా కేంద్రం లో ఆదివారం అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉచిత బిపి, షుగర్, ఈసీజీ వంటి ఇతర రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరానికి పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజకుమార్, జనరల్ మేనేజర్ సుమన్ రావు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా, నూతనంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన బాదం ప్రవీణ్ ను ఈ సందర్భంగా సన్మానం చేశారు.

# ఘనంగా ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా సంస్మరణ సభ .

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి త్రివేణి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా సంస్మరణ సభను జరిగింది. ఈ సభకు సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య అధ్యక్షత వహించారు. మొదటగా సమావేశంలో ప్రొఫెసర్ సాయిబాబా కు జోహార్లు అర్పించారు. ఈ సభలో ప్రధాన వక్త వీక్షణం మాస పత్రిక సంపాదకులు ఎన్. వేణుగోపాల్ ప్రసంగించారు.విప్లవ మేధావి, కవి, ప్రజా ఉద్యమాల మిత్రుడు ప్రొఫెసరుసాయిబాబా మరణం దిగ్భ్రాంతి కరమైనది. ఇది కేవలం అనారోగ్య కారణాల వల్ల మాత్రమే జరిగింది కాదు. ఈ అసహజ, అకాల మరణానికి కారణం ఒక నిరపరాధి కి పది సంవత్సరాలుగా నాగపూర్ అండా సెల్ లో దుర్భర జైలు శిక్ష విధించబడటం . ఆరోగ్య సమస్యలపట్ల జైలు అధికారుల నిర్లక్ష్యం,సరైన వైద్యం అందక పోవటమే అన్నారు. ప్రభుత్వాలు ప్రజల మీద సాగిస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా ఢిల్లీ వేదికగా దేశవ్యాప్తంగా ,అంతర్జాతీయంగా సంఘీభావాన్ని కూడగట్టడంలో అగ్ర భాగాన నిలిచాడు కనుకనే రాజ్యం సాయిబాబాపై కక్ష్య పూనింది.దాని పర్యవసానమే ఈ అసహజ మరణం.ఇది ఉద్దేశ్య పూర్వకంగానే రాజ్య ప్రేరేపిత హత్య అన్నాడు. సాయిబాబా జైలుకు వెళ్ళే వరకు మాత్రమే కాదు తుది శ్వాస వరకు పోరాటమే జీవితంగా గడిపాడు. ఆయన అమరత్వాన్ని ఎత్తి పట్టడం, ఆదివాసీలపై ,పీడితులపై పాలక వర్గాలు సాగిస్తున్న యుద్ధాన్ని,హింసను వ్యతిరేకిస్తూ పోరాటం కొనసాగించడమే సాయిబాబాకు మనం ఇవ్వగల నివాళి అన్నారు.

# కబడ్డీ జట్టుకు ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 28:-



చిన్నంబావి మండలంలోని వెలగొండ గ్రామానికి చెందిన వి వెంకటేష్ నాయుడు పాలమూరు కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారు. ఇటీవల మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ సెలక్షన్స్ లో జిల్లా జట్టుకు వెలగొండ గ్రామానికి చెందిన వెంకటేష్ నాయుడు ఎంపికయ్యారని పాలమూరు యూనివర్సిటీ సెక్రెటరీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30 నుండి నవంబర్ 02 వరకు తమిళనాడులోని చెన్నైలో జరిగే సౌత్ జోన్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. దీంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేష్ ను అభినందించారు.

# జర్నలిస్టులను మోసం చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి........
వనపర్తి జిల్లా ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా పట్టణంలో నందిల్స్ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....జర్నలిస్టుల ఇండ్ల పట్టాల విషయంలో పూర్తిస్థాయిలో జర్నలిస్టులను మోసం చేసిన పచ్చి మోకారి నీవు అని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు జర్నలిస్టు మిత్రులు ఎవరు అధైర్యపడ్డ వద్దని అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పత్రిక నగర్ పేరా ప్రతి ఒక్క జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మించే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇదే తరహాలో కుల సంఘాలకు సైతం భవన నిర్మాణాలు చేపడతామంటూ ప్రగల్ బాలు పలికారి తప్ప పైసా నిధులు కూడా ఇవ్వలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు అన్ని మార్కెట్ యార్డులపై అప్పులు తీసుకువచ్చి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేశారని చెప్పడం సిగ్గుచేటని ఎమ్మెల్యే విమర్శించారు రోడ్ల విస్తరణలో ఇష్టానుసారంగా వ్యవహరించి నిధులు లేకుండానే నిర్మాణాలు చేపట్టామని నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 18 వేల ఒక వంద మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు త్వరలోనే రైతు భరోసా సైతం రైతుల అకౌంట్లో జమవుతుందని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదని ఎమ్మెల్యే అన్నదాతలకు భరోసా కల్పించారు ఈ పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ద్యారపోగు వెంకటేష్ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

# 29న నిజామాబాద్ కు బీసీ కమిషన్ బృందం రాక

## కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వెల్లడి

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ అక్టోబర్ . 27.24.

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీ.సీ. కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోనీ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ సంక్షేమ శాఖ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. ఆసక్తి గల వారు వారి అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా కమీషన్ కు సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, పేర్కొన్నారు.


# సిద్ధేశ్వర స్వామీ ఆశీస్సులు కొమ్మూరికి ఉండాలి

## జంగిటి కళ్యాణి - నరేష్ కుమార్.

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని కొడువటూర్ స్వయంభు సిద్ధేశ్వర స్వామీని దర్శించుకున్న కొడువటూర్ సిద్ధేశ్వర స్వామి ఉత్సవ కమిటీ డైరెక్టర్ జంగిటి కల్యాణి ,నరేష్ లు. మరియు కల్యాణి జన్మదిన సందర్భంగా సిద్ధేశ్వర స్వామీనీ దర్శించుకొని అనంతరం డైరెక్టర్ గా స్థానం కల్పించిన జనగామ డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, భవిష్యత్తులో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్వామివారి ఆశీస్సులతో ప్రజాసేవలో సముచిత స్థానం దక్కాలని అన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం1978-80 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన మా మిత్రుడు,జి నాగేశ్వర్ అకాల మరణము చెందినందుకు చింతిస్తు వారి కుటుంలు సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ వారి, కుమారుడు,జి సంతోష్ కుమార్, కు ఇంటర్ చదివిన విద్యార్థులు అందరు కలిసి 45, 350 రూపాయలు అందించారు, అనంతరం వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు,కార్య క్రమంలో ఈదులకంటిప్రతాపరెడ్డి,ఎం వెంకటయ్య, పి, పంజనేయులు,డి ఆర్ కె, ప్రభాకర్, కె,రాజేశం, రమేశ్, దొంకరయ్య,పి వెంకటేశం, బి బిక్షపతి, రామ్మూర్తి,, ఎకనాధం,ఇలక్ష్మారెడ్డి తదితపేలు పాల్గొన్నారు

# తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్

హైదరాబాద్ ప్రజా గొంతుక




తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు సంబంధించిన సభ్యులు పాల్గొన్న సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఒలింపిక్ సంఘం ఎకెఎఫ్ఐ సభ్యులు అబ్జర్వర్ లుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా మహేందర్ రెడ్డి,కోశాధికారి గా రవి ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన కాసాని వీరేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ... తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీకి తను సేవ చేసే అదృష్టాన్ని కల్పించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

# మేడారం అడవుల్లో ప్రకృతి అటవీ విపత్తు ప్రదేశ పరిశీలన

## పాల్గొన్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/ములుగు:

జిల్లాలోని సమ్మక్క సారక్క తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో గత కొద్ది రోజుల క్రితం సంభవించిన భారీ అటవీ విపత్తు జరిగిన ప్రదేశాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు,రాష్ట్ర కమిటీ సభ్యులు జి.సంజీవ,గోవిందరావుపేట మండల అధ్యక్షులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లతో కలిసి సందర్శించారు.గత కొన్ని రోజుల క్రితం మేడారం తాడ్వాయి రహదారికి ఆనుకొని ఉన్న దట్టమైన అడవి ప్రాంతంలో భారీ వర్షాలతో,సుడిగాలుల ప్రభావంతో సుమారుగా 600 ఎకరాల్లో రమారమి 70 వేల చెట్లు వేర్లతో సహా పెకలించుకుని నేలమట్టమయ్యాయి.భారీ వృక్షాలు ఈ విధంగా నేలమట్టమవడం ఇది మొదటిసారని స్థానికులు చెప్పుకొచ్చారు.దీంతో భారీ అటవీ ప్రళయంతో బీభత్సవం జరిగిందని అన్నారు. ఆ సమయంలో రహదారిపై రాకపోకలు ఉంటే తీవ్ర ప్రాణనష్టం జరిగి ఉండేదని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ ప్రకృతి విధ్వంసాల వల్లనే ఇలాంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని ఇలాంటి సంఘటనలపై లోతైన అధ్యయనం చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు.ములుగు జిల్లాలో చాలాచోట్ల అడవులను నరకడంతో పాటు నదులలోని ఇసుకను తరలించడం కూడా భూగర్భ ప్రళయాలకు తావిచ్చే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రకృతికి విరుద్ధంగా ఏ పని చేసినా అంతే స్థాయిలో అనర్థాలు ఎదురవుతాయని అన్నారు.అటవీ బచావో పేరిట కార్యక్రమాలు ఏర్పాటు చేసి ములుగు ప్రాంతంలో ఉన్న అడవులను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల నాయకులు శ్రీను,వినోద్,అనిల్ కుమార్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏటూర్గు నాగారం రెవిన్యూ డివిజన్ కోసం అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి సీతక్కకు కృతజ్ఞతలు:

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.ములుగు అక్టోబర్ 27: గోవిందరావుపేట లో కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశం ఏర్పాటు చేయగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్ మాట్లాడుతూ, ములుగు జిల్లా కేంద్రంలోని, ఏటూరునాగారం మండల కేంద్రంను రెవిన్యూ డివిజనుగా మార్చాలని తెలంగాణ రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క , ప్రభుత్వాన్ని గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నీ కోరగా, నిన్న జరిగిన కాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి గారు, ఏటూరునాగారం ను రెవిన్యూ డివిజన్ గా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.అలాగే ములుగు జిల్లా కు సమక్క, సారక్కల గిరిజన యూనివర్సిటీకి భూమి కేటాయించినందుకు సి.ఎం. రేవంత్ రెడ్డి కి, మంత్రి వర్యులు సీతక్క గార్లకి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా ప్రజలురెవిన్యూ డివిజన్ ద్వారా చుట్టూ వున్న గ్రామాల ప్రజల భవిష్యత్ రూపు రేఖలు మారబోతోందనీ, అదేవిధంగా రైతుల కళ్ళల్లో ఆనందం చూడడానికి రైతులకోసం సన్న వడ్లుకు 500/- రూపాయలు బోనస్ ప్రకటించినందుకు ప్రభుత్వానికి రుణపడి ఉండాలనీ అన్నారు.అందరి లాగా సీతక్క మాటల మనిషి కాదనీ, చేతల మనిషీ అని జిల్లా ప్రజలు అంటున్నారని మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.